# నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాల ఊరేగింపు.

ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారి తనయుడు చింతా సాయినాథ్.

మాజీ సి డి సి చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి శంకరి విజేంద ర్ రెడ్డి.

తెలుగు జ్యోతి దినపత్రిక జులై 28 సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల ఊరేగింపు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. సంగారెడ్డి ఐబి నుంచి ప్రారంభమైన ఈ బోనాల ఊరేగింపు అస్తవల్ వరకు సాంప్రదాయబద్ధంగా కొనసాగింది. డబ్బు చప్పుళ్ళు, భక్తి గీతాలు, పోతరాజుల విన్యాసాలు, మహిళల బోనాలతో ఊరేగింపు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తనయుడు చింతా సాయినాథ్ బి ఆర్ ఎస్ నాయకులు, మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ సి డి సి చైర్మన్ విజయేందర్ రెడ్డి, పాల్గొనీ శ్రీ ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు .అనంతరం బోనాల ఊరేగింపులో పాల్గొని భక్తులను పలకరించారు. వారితో కలిసి చిందులు వేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చింత సాయినాథ్ బి ఆర్ ఎస్ సంగారెడ్డి నియోజకవర్గ నాయకులు, కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్రెడ్డి లను శాలువాలతో ఘనంగా సత్కరించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ ప్రజలందరికీ అమ్మవారి కటాక్షం






లభించాలని, ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు వెల్లువిర్యాలని వారు ఆకాశించారు. ఈ కార్యక్రమంలో ఒక అసిన్ శ్రీకాంత్, రవి, అక్షయ్, అఖిల్ ,నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ప్రజా ప్రతినిధులు , పార్టీ నాయకులు, మహిళలు యువకులు భక్తులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన (282) మంది ( బి ఎల్ ఏ)ల సమావేశం.



తేదీ 29 ,7 ,2026 న బుధవారం నాడు సాయంత్రం 4.00,జూఎ గంటలకు.


క్లాసిక్ గార్డెన్స్ సంగారెడ్డి లో నిర్వహించబడుతుంది.

తెలుగు జ్యోతి దినపత్రిక జులై 28 సంగారెడ్డి ప్రతినిధి.

ఈ సమావేశంలో జగ్గారెడ్డి సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బి ఎల్ ఏ లతో నేరుగా సమావేశమై ముఖ్యమైన అంశాలపై చర్చించనున్నారు.బి ఎల్ ఏ లు తమ బూతులకు సంబంధించిన పూర్తి సమాచారంతో రావలసిందిగా మనవి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, ఏఎంసీ చైర్మన్లు, మున్సిపల్ చైర్ పర్సన్ లు, కౌన్సిలర్లు, గ్రామ, వార్డు, పార్టీ అధ్యక్షులు, గ్రామ సర్పంచులు, సాయంత్రం 4.00 జూఎ గంటలలోపు, క్లాసిక్ గార్డెన్ సంగారెడ్డికి చేరుకోవాల్సిందిగా మనవి. అలాగే ప్రతి బూతుకు సంబంధించిన బిఎల్ఎ తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ సంగారెడ్డి నియోజకవర్గ నాయకులు తెలియజేసినారు.

# టిప్పర్ లారీలతో దెబ్బతిన్న జమిస్తాపూర్ రహదారి.. మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తుల విజ్ఞప్తి






తెలుగు జ్యోతి జూలై 28 తెలకపల్లి:

నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలంలోని జమిస్తాపూర్ గ్రామం నుంచి నాగర్‌కర్నూల్‌కు వెళ్లే ప్రధాన రహదారి టిప్పర్ లారీల అధిక రాకపోకల కారణంగా పూర్తిగా దెబ్బతిన్నదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై భారీ గుంతలు ఏర్పడటంతో తరచూ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఈ మార్గంలో ప్రతిరోజూ జమిస్తాపూర్, కార్వంగ, తల్లపల్లి గ్రామాలకు చెందిన ప్రజలు విద్య, ఉద్యోగ, వైద్య మరియు ఇతర అవసరాల కోసం నాగర్‌కర్నూల్‌కు ప్రయాణిస్తున్నారని పేర్కొన్నారు. గ్రామీణ రహదారుల నిర్వహణ సంబంధిత శాఖల బాధ్యతల్లో భాగమేనని ప్రభుత్వ మార్గదర్శకాలు పేర్కొంటున్నాయి.ప్రస్తుతం రహదారి అధ్వాన్నంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, వెంటనే రహదారికి మరమ్మతులు చేపట్టి గుంత లను పూడ్చి ప్రయాణానికి అనుకూలంగా మార్చాలని జమిస్తాపూర్ గ్రామస్తులు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నారు.


## కొండాపూరంY M R O మరియు M P D O ఆఫీసులో పలు సమస్యలపై మెమో ర౦డం ఇచ్చిన నీ రడీ ఆంజనేయులు.




తెలుగు జ్యోతి దినపత్రిక 28 జూలై సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం లో ఈరోజు ౧ =ౢా కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు మరియు వారి పార్టీ నాయకులతో కలిసి కొండాపూర్ మండల ఎమ్మార్వో కార్యాలయంలో మరియు ఎంపీడీవో కార్యాలయంలో అధికారులకు పలు సమస్యలు తీర్చుట కోసం మెమో రండం ఇవ్వడం జరిగిందన్నారు. ముఖ్యంగా మల్కాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో పలు సమస్యలపై చర్చించి సమస్యలు పరిష్కరించాలని ౧=ౢా కొండాపూర్ మండల పార్టీ అధ్యక్షులు నీరడి ఆంజనేయులు ఎంపీడీవో మరియు ఎమ్మార్వో లకు మెమోరండం ఇచ్చినట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియలో పెండింగ్ ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయాలి: తహసిల్దార్ ముంతాజ్ బేగం

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూలై 28

కొత్తూర్ తహసిల్దార్ ముంతాజ్ బేగం ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేలా వివిధ పార్టీ నాయకులు సమావేశంలో నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ ముంతాజ్ బేగం మాట్లాడుతూ, ఓటర్ల వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ స్థాయి నాయకులు పూర్తి సహకారం అందించాలని కోరారు.నిర్దేశించిన గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యేలా అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, కొత్తూరు మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, వీరమోని దేవేందర్ ముదిరాజ్, కర్రోల్ల సురేందర్, చిల్కామారి నరసింహ, శివచారి, మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు రణధీర్ గౌడ్, తీగపూర్ ఆంజనేయులు తదితర రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంచనపల్లి సాయి కిరణ్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా.. రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 28

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో మంచనపల్లి సాయి కిరణ్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాడిగే శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఘసిమ్యగూడ రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయి కిరణ్ గౌడ్ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు.అనంతరం కిరణ్ గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గాడిగే శ్రీకాంత్ గౌడ్. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, అభిమానులు, స్నేహితులు పాల్గొని సాయి కిరణ్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూజారి మల్లికార్జున్, లక్ష్మణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకమ్మగూడలో గడ్డి మందు పిచికారీ..



సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్

(తెలుగు జ్యోతి న్యూస్)షాద్ నగర్ ప్రతినిధి జులై 28

నందిగామ మండలంలోని వెంకమ్మగూడ గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ ఆధ్వర్యంలో రోడ్ల పక్కన, కాలనీలలో విపరీతంగా పెరిగిన పిచ్చిమొక్కలు, గడ్డిని తొలగించేందుకు గడ్డి మందు పిచికారీ కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామంలో పిచ్చిమొక్కలు, గడ్డి అధికంగా పెరగడం వల్ల దోమలు, క్రిమికీటకాలు పెరిగి సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ముందస్తు చర్యగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ గొర్లపల్లి అశోక్ తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు గ్రామ పంచాయతీ నిరంతరం కట్టుబడి ఉంటుందని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డే యాదగిరి, వార్డు సభ్యులు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోటరు జాబితా సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్ )గుమ్మడిదల గ్రామ ప్రజలకు విజ్ఞప్తి.




భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి . గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి.




**తెలుగు జ్యోతి జాతీయ దినపత్రిక**
**28 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా, గుమ్మడిదల మున్సిపాలిటీ గుమ్మడిదల గ్రామంలోని ప్రతి కుటుంబానికి విజ్ఞప్తి చేస్తున్న .బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి. గుమ్మడిదల మున్సిపల్ వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి వారు మాట్లాడుతూ గుమ్మడిదల ప్రజలకు విజ్ఞప్తి చేయుచున్నది ఏమనగా (ఎస్ ఐ ఆర్,) గడువు ముగియడానికి ఇంకా 6,రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి ,కాబట్టి ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా ఎన్యూ మరేసన్ పారాన్ని నింపి సంబంధిత. బూతు లెవల్ ఆఫీసర్( బిఎల్ఓ కు) సమర్పించాలని విజ్ఞప్తి చేశారు మీ ఇంటి తోపాటు మీ పొరుగువారు కూడా ఫారం సమర్పించారా లేదా తెలుసుకోండి. సమర్పించకపోతే వెంటనే వారికి తెలియజేసి సంబంధిత బిఎల్ఓ కు అందించ వలసిందిగా సహకరించండి అని వీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలియజేశారు.

# కుత్బుల్లాపూర్ జోన్‌లో అభివృద్ధి పనులకు వేగం.. గడువులోగా పూర్తి చేయాలని ఆదేశాలు

**ట్రాఫిక్, జంక్షన్ అభివృద్ధి, ఫుట్‌పాత్‌లు, సిగ్నల్స్ ఏర్పాటుపై అధికారుల సమీక్ష**
**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్ : జూలై 28**

కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, ట్రాఫిక్‌కు సంబంధించిన పెండింగ్ సమస్యల పరిష్కారంపై అధికారులు సమన్వయ సమావేశం నిర్వహించారు. కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి జోనల్ కమిషనర్ శ్రీ పింకేష్ కుమార్ లలిత్ కుమార్, ఐఏఎస్, సైబరాబాద్ ట్రాఫిక్–2 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ శ్రీమతి శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్ సంయుక్తంగా అధ్యక్షత వహించారు.సమావేశంలో కుత్బుల్లాపూర్ జోన్‌కు చెందిన డిప్యూటీ కమిషనర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (ఈఈలు), డిప్యూటీ ఇంజినీర్లు (డీఈలు), అసిస్టెంట్ ఇంజినీర్లు (ఏఈలు), జీడిమెట్ల ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ, జీడిమెట్ల, బాలానగర్, మేడ్చల్, కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ల





ఎస్‌హెచ్‌ఓలు, మియాపూర్ ఆర్‌ఐ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌ల వారీగా పెండింగ్‌లో ఉన్న జంక్షన్ అభివృద్ధి పనులు, ఫుట్‌పాత్‌ల నిర్మాణం, విద్యుత్ స్తంభాల తరలింపు, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు, ట్రాఫిక్ సూచిక బోర్డుల ఏర్పాటు, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యల నివారణకు చేపడుతున్న చర్యలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన, అంతరాయం లేని ట్రాఫిక్ వ్యవస్థను అందించాలంటే సంబంధిత శాఖలన్నీ పరస్పర సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# హైడ్రాపై హైకోర్టు వ్యాఖ్యలను స్వాగతించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

**హైడ్రా కమిషనర్‌ను తొలగించాలని హైకోర్టు ఆదేశాలు పేదల విజయమేనని వ్యాఖ్య**
**ప్రభుత్వం హైడ్రా ద్వారా దురాక్రమ పాలన సాగించిందని విమర్శ**
**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్: జూలై 28**

హైడ్రా కమిషనర్ రంగనాథ్ వ్యవహార తీరుపై రాష్ట్ర హైకోర్టు చేసిన వ్యాఖ్యలను స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. పేట్ బషీరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, హైడ్రా ద్వారా ప్రభుత్వం ప్రజలపై దురాక్రమ పాలన సాగించిందని ఆరోపించారు. హైడ్రా కమిషనర్‌ను తొలగించాలని హైకోర్టు ఇచ్చిన ఆదేశం పేద ప్రజల విజయమని, అధర్మంపై ధర్మం సాధించిన విజయంగా బీఆర్ఎస్ భావిస్తోందన్నారు. పేదల పక్షాన బీఆర్ఎస్ సాగించిన పోరాటానికి ఈ తీర్పు ప్రతిఫలమని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగిస్తున్నారని ఆరోపించిన వివేకానంద్, “తమకు నచ్చిన వారికి నజరానా, నచ్చని వారికి జరిమానా” అనే విధానంతో హైడ్రా పనిచేసిందని విమర్శించారు. విపత్తుల సమయంలో ప్రజలకు అండగా నిలవాల్సిన వ్యవస్థ ప్రజలను మరింత ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. హైడ్రా వల్ల ప్రజలకు జరిగిన మేలు గోరంత కాగా, నష్టం కొండంతగా ఉందని వ్యాఖ్యానించారు. హైకోర్టు తీర్పు నేపథ్యంలో రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖ మంత్రిగా కొనసాగే నైతిక అర్హత కోల్పోయారని, వెంటనే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బుల్డోజర్ రాజ్ కాకుండా రాజ్యాంగం, చట్టాల ప్రకారం పాలన సాగించాలని



ప్రభుత్వానికి సూచించారు. హైడ్రా వంటి వ్యవస్థ పేద, మధ్యతరగతి ప్రజలకు హైడ్రోజన్ బాంబులా మారిందని, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఇప్పటికే అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రా వ్యవస్థను రద్దు చేస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. రంగనాథ్ స్థానంలో మరొకరు వచ్చినా ప్రభుత్వ విధానాలు మారకపోతే హైడ్రా తీరు మారదని అభిప్రాయపడ్డారు. రాహుల్ గాంధీ రాజ్యాంగ పరిరక్షణ గురించి మాట్లాడుతున్నప్పటికీ, రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై మౌనం పాటించడం అనేక అనుమానాలకు తావిస్తోందని అన్నారు. అలాగే విద్యా శాఖ, పాలన తదితర అంశాలపై కూడా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి హెచ్చరికగా నిలిచాయని, ఈ పరిణామాలతో ప్రభుత్వానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని కేపీ వివేకానంద్ పేర్కొన్నారు.

# ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ల పరిశీలనడీసీపీ యోగేష్ గౌతమ్



**రోడ్డు భద్రత మెరుగుదలకు త్వరితగతిన చర్యలు చేపడతాం : కొత్తూరు సీఐ నర్సయ్య**
**తెలుగు జ్యోతి న్యూస్ షాద్‌నగర్ ప్రతినిధి జులై 28**

రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రయాణికుల భద్రతను మెరుగుపర్చే లక్ష్యంతో షాద్‌నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రమాదకర ప్రాంతాల్లో మంగళవారం ప్రత్యేక పరిశీలన నిర్వహించారు. చేవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణ, సంబంధిత పోలీసు అధికారులు, షాద్‌నగర్, నందిగామ, శంషాబాద్ పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, జాతీయ రహదారుల సంస్థ ఇంజనీర్ భాను ప్రతాప్ శర్మ, కాంట్రాక్టర్ ప్రతినిధులు కలిసి బ్లాక్ స్పాట్లను పరిశీలించారు. శంషాబాద్, కొత్తూరు, నందిగామ, షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, వాటి కారణాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన హెచ్చరిక బోర్డులు, రోడ్డు భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాల్సిన అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కొత్తూరు సీఐ నర్సయ్య మాట్లాడుతూ, రహదారి భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద అవసరమైన భద్రతా చర్యలను సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని త్వరితగతిన అమలు చేస్తామని తెలిపారు. ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ, జాతీయ రహదారుల సంస్థ సంయుక్తంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# కంది మండలం ,చిదురుప్ప రైతు వేదికలో వ్యవసాయ మరియు ప్రాసెస్ ఆహార ఉత్పత్తుల అవగాహన సదస్సు ఘనంగా నిర్వహణ.







**తెలుగు జ్యోతి జాతీయ దినపత్రిక జులై 28 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా ,కంది మండలం చిదురుప్ప గ్రామ రైతు వేదికలో మంగళవారం రోజున వ్యవసాయ మరియు ప్రాసెస్ ఆహార ఉత్పత్తుల ఎగుమతులపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని (ఏపీ ఈ డి ఏ) హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు గ్రామ సర్పంచ్ శ్రీశైలం యాదవ్, ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి, పంచాయతీ సభ్యులు ,గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 28.07 .2026.. మంగళవారం ఉదయం 10. 00. గంటలకు ప్రసారమైన,( రైతు నేస్తం) 100 వ ఎపిసోడ్ నువ్వు అందరూ కలిసి రైతు వేదికలోని పెద్ద స్క్రీన్ పై వీక్షించారు. రైతులకు ఉపయోగపడే సమాచారంతో కూడిన ఈ ప్రత్యేక ఎపిసోడ్ ను చూసిన రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వ్యవసాయ అధికారులు రైతులతో మాట్లాడుతూ, వ్యవసాయ ఉత్పత్తులను విలువ ఆధారితంగా మార్చి, ప్రాసెస్ చేసి ఎగుమతి చేసే అవకాశాల గురించి ఏపీ ఈ డి ఏ అందిస్తున్న సహాయ సహకారాల గురించి వివరంగా అవగాహన కల్పించారు. రైతులు తమ ఉత్పత్తులకు మంచితర పొందేందుకు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని ఇలాంటి అవగాహన సదస్సులు నిరంతరం నిర్వహించాలని గ్రామ నాయకులు, ప్రజలు, రైతులు కోరారు.

# షాపూర్ నగర్ నుండి సూరారం వరకు రోడ్డు ఆక్రమణల తొలగింపు






**జీహెచ్ఎంసీ--పోలీసుల సంయుక్త ప్రత్యేక డ్రైవ్..**

**అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యల హెచ్చరిక**

**తెలుగు జ్యోతి న్యూస్ షాపూర్:జూలై 28**

సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు గాజులరామారం సర్కిల్ పరిధిలోని షాపూర్‌నగర్ నుంచి సూరారం వరకు ఉన్న ప్రధాన రహదారిపై ప్రత్యేక ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ట్రాఫిక్‌ను సాఫీగా నిర్వహించేందుకు పోలీసు శాఖ సమన్వయంతో ఈ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.

రహదారులను ఆక్రమించి ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలు, అడ్డంకులను అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా గాజులరామారం ఉప కమిషనర్ యూ. వెంకట రాములు మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమ కట్టడాలు నిర్మించినా లేదా రహదారులను ఆక్రమించినా వారిపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) ఆర్. సుమిత్ర, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ (టీపీఎస్) బి. సరిత సేన్ తమ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ప్రజలు ప్రభుత్వ రహదారులు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించకుండా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. రహదారులపై అక్రమ ఆక్రమణలు కొనసాగితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## కట్యాచార్యులపేట" లో శ్రీశ్రీశ్రీ షిర్డిసాయిబాబా వారి గురుపూర్ణిమ మహోత్సవ వేడుకలు





**కట్యాచార్యులపేట గ్రామం లో అన్నదాన కార్యక్రమం...**

**ఎక్స్ సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :**

ఆమదాలవలస మండలం కట్యాచార్యులపేట గ్రామం లో షిర్డీ సాయిబాబా మందిరం స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ పరాభవ నామ సంవత్సర ఆషాడ మాస శుద్ధ పూర్ణిమ అనగా 29-07-2026 బుధవారం ఉదయం 6 గం॥ల నుండి 12 గం॥ల వరకు స్వామి వారి అర్చన ఆరాధన జరుపబడును అని ఎక్స్ సర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అన్నారు అలాగే ఈ అన్నసంతర్పణ కార్యక్రమం జరుపబడును అని అన్నారు. అలాగే యావన్మంది ప్రజలు పాల్గొని బాబా వారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించి సాయిబాబా కృపకు పాత్రులు కాగలరు అని కట్యాచార్యులపేట సర్పంచ్, శ్రీ సాయి ధ్యాన మందిర కమిటీ మరియు గ్రామ పుర ప్రజలు కోరారు.

# రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించిన ఉప సర్పంచ్‌లు

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూలై 28**





ఉప సర్పంచ్‌లకు పంచాయతీరాజ్ చట్టం-2018 ద్వారా కల్పించిన చెక్ పవర్‌ను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఉప సర్పంచ్‌ల సంఘం నాయకులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు.రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల కార్తీక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్ట శ్రీనివాస్ పిలుపు మేరకు షాద్‌నగర్ నియోజకవర్గ ఉప సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మల్కయ్య గోవర్ధన్ రెడ్డి, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు ముక్కుపోగుల ప్రకాష్ గౌడ్, షాద్‌నగర్ జనరల్ సెక్రటరీ జి.అభినవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచ్‌లు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఉప సర్పంచ్‌లపై వస్తున్న ఆరోపణలను ఖండించాలని, గ్రామాభివృద్ధి కార్యక్రమాలు సజావుగా కొనసాగేందుకు చెక్ పవర్‌ను కొనసాగించాలని కోరారు.ఉప సర్పంచ్‌లకు నెలకు ?5,000 గౌరవ వేతనం, వార్డు సభ్యులకు నెలకు ?3,000 పారితోషికం అందించాలని డిమాండ్ చేశారు. గ్రామ సర్వసభ్య సమావేశాల్లో ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.చెక్ పవర్ కొనసాగితే గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని వారు పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మట్ట శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు భాస్కర్ నాయక్, గౌరవ అధ్యక్షుడు రాలబండి శివకుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు టి.రోహిత్, జి.బాలరాజ్, ఇ.యాదగిరి రెడ్డి, పలువురు మండల అధ్యక్షులు, ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఇబ్రహీంకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూలై 28**

కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సీనియర్ నాయకుడు ఎం.డి. ఇబ్రహీం మంగళవారం షాద్ నగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎం.డి. ఇబ్రహీం మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ప్రతాప్ రెడ్డి కూడా ఎం.డి. ఇబ్రహీంను శాలువాతో సన్మానించి జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు చేపట్టినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నూతన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదర్‌నగర్‌లో ఘనంగా బోనాల వేడుకలు..

**అమ్మవారికి బోనం సమర్పించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గణేష్ యాదవ్ ఆషాడ మాసం సందర్భంగా మైసమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు, స్థానిక భక్తులు**



**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, జూలై 28:**

ఆషాడ మాసం సందర్భంగా మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానమేట్ గ్రామానికి చెందిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గణేష్ యాదవ్ మంగళవారం హైదర్‌నగర్‌లోని మైసమ్మ అమ్మవారి దేవాలయంలో బోనం సమర్పించి తన మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా గణేష్ యాదవ్ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంపై అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, గంగల నరసింహ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్, గంగల జంగయ్య యాదవ్, గంగల మల్లేష్ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు గంగల రాధాకృష్ణ యాదవ్, ఉప్పల ఏకాంత్ గౌడ్, నారగోని కృష్ణ గౌడ్, టీఆర్ఎస్ నాయకుడు నిర్మల రామకృష్ణ గౌడ్, బోయిని మహేష్ యాదవ్, సంగారెడ్డి టీఆర్ఎస్ నాయకులు, కే. కృష్ణ నాయక్, బ్రహ్మ యాదవ్, కోటేష్, రజనీకాంత్ రెడ్డి, శీను నాయక్, ఎన్. లక్ష్మణ్ ముదిరాజ్, రామస్వామి యాదవ్‌తో పాటు పలువురు సోదరులు, బంధుమిత్రులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

